AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.21/ఎస్.పి/తెలంగాణ తేది: 08-07-2020

**"సమస్త లోకాః సుఖినో భవంతు" అన్న "మహిమాన్విత మంత్రం యొక్క శక్తి ద్వారా ప్రపంచ శాంతి" అన్న అంశం పై అఖిల భారత అధ్యక్షుల సందేశం:**

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులకు సాయిరాం!

స్వామి వారు తరచూ మనందరిచే జపింపజేయు "సమస్త లోకాః సుఖినో భవంతు" అను విశ్వశాంతి మంత్రం యొక్క శక్తిని గురు పూర్ణిమ పర్వదినమున శ్రీవారి దివ్యసందేశము ద్వారా మరొక్క సారి గుర్తుచేసుకున్నాం. విశ్వ శాంతి కొరకు ఈ మంత్రాన్ని జపించమని స్వామి మనల్ని ఎన్నో సార్లు ప్రోత్సహిస్తూనే ఉన్నారు. సమస్త మానవాళి మరియు సమస్త లోకములు శాంతిగా ఉండుటకు ఈ మంత్రాన్ని ఇప్పుడున్న పరిస్థితుల్లో మనందరం ఇంకా ఎక్కువ చేయవలసి ఉన్నది.

అన్ని రంగాలలో మానవాళి ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితి, సందిగ్ధతలను దాటుటకు ఈ విశ్వ శాంతి మంత్రం మాత్రమే నిజమైన సమాధానమని చెప్పవచ్చు. ఈ ప్రార్థనయొక్క మహత్తును తెలిపే ఒక వీడియో జత పరుస్తున్నాను. ఈ వీడియోను భక్తులు మరియు సంస్థ సభ్యులు తప్పక వీక్షించవలెను. అంతేకాక వ్యక్తి, కుటుంబ, సమాజ స్థాయిలో ఏ యే పద్ధతుల్లో ఈ మంత్రాన్ని జపించవచ్చో సూచనలతో కూడిన ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా జతపరచబడినది.

పవిత్ర భావనతో అందరం ఎల్లప్పుడూ ఈ విశ్వ శాంతి మంత్రాన్ని జపిస్తూ మనతోపాటు ప్రతి సభ్యుడు/భక్తుడు జపించేలా ప్రోత్సహిద్దాం. ప్రారంభ సూచకంగా ప్రస్తుతం రోజూ నిర్వహిస్తున్న సాయి గాయత్రీ జపం (రాత్రి 9 నుండి 9.15 వరకు) అనంతరం కనీసం 9 సార్లు "సమస్త లోకాః సుఖినో భవంతు" అను ఈ మంత్రాన్ని నవంబర్ 23 వరకు జపించుదాము. కాలక్రమేణా అభ్యాసముగా మారి మన దైనందిన జీవితంలో నిత్యము జపించగలిగే ఆధ్యాత్మిక సేవా సాధనగా మారిపోతుంది.

- రెండవ పేజీ

ఈ మంత్ర జప అనుష్ఠానమును మనమందరము మనసా, వాచా, కర్మణా నిర్వహిస్తూ, ఇప్పుడున్న పరిస్థితులలో ఈ సాధన ఉద్ధృతముగా చేయవలసిన అవసరమున్నదని భావిస్తూ తద్వారా స్వామి అనుగ్రహం అన్ని లోకాలపై ప్రసరిస్తుందని అందరం అర్థం చేసుకోవాలి.

తప్పకుండా అందరం కలసి "సమస్త లోకాః సుఖినో భవంతు" మంత్రాన్ని దీక్షతో జపించి స్వామి అనుగ్రహానికి పాత్రులమవుదాం.

వీడియో డౌన్ లోడ్ చేసుకొనే లింక్

https://drive.google.com/file/d/1YjB5B1qQwFQK3tFksWGtsyiIz2qGroBB/view?usp=sharing

అందరితో ఈ వీడియో పంచుకోండి.

మీ జిల్లాలో బాధ్యులందరితో, ముఖ్యముగా యువజన ప్రతినిధులతో కలిసి ఈ కార్యక్రమ నిర్వహణ అమలు చేయగలరని మనవి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్
రాష్ట్ర అధ్యక్షులు